GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 27-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మొబైల్ దొంగ అన్సారీపై చర్యలు తీసుకోవాలి

### సుల్తాన్‌బజార్ పీఎస్‌లో డీసీపీ ఫిర్యాదు

### వివరాలు వెల్లడించిన ఇన్‌స్పెక్టర్ నరసింహ

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 26. మొబైల్ దొంగ అన్సారీపై చర్యలు తీసుకోవాలని సుల్తాన్‌బజార్ పీఎస్‌లో డీసీపీ చైతన్యకుమార్ ఆదివారం ఫిర్యాదు చేశారు. ఛాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్ వద్ద సెల్‌ఫోన్ దొంగలను పట్టుకునే క్రమంలో డీసీపీ గాయాలపాలై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీస్ అధికారులపై కత్తితో దాడి చేసేందుకు యత్నించి గాయాలపాలైన పాత నేరస్థుడు మహ్మద్ ఓమర్ అన్సారీకి ఆదివారం వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిసింది. కాగా ఈ కేసులో పరారీలో ఉన్న ఆటోడ్రైవర్‌తోపాటు మరో నిందితుడి కోసం 5 ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

2లో



# నీటి గుంతలో పడి అక్కాచెల్లెళ్ల మృతి

ఘట్‌కేసర్, అక్టోబర్ 26ః ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు అక్కా చెల్లెళ్లు నీటి గుంతలో పడి దుర్మరణం చెందారు. ఆదివారం సెలవు దినం కావటంతో తల్లిదండ్రులు ఊరు వెళ్లగా పశు వులకు నీళ్లు తాపడానికి వెళ్లిన ఇద్దరు బాలికలు గుంతలో పడి మృత్యువాత పడ్డారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అంకుషాపూర్‌కు చెందిన కొండల మల్లేష్ కుమార్తెలు హరిణి(16), గాయత్రి(13)లు ఎన్ఎఫ్‌సీనగర్‌లో నివాసం ఉంటున్నారు. మధ్యాహ్నం సమయంలో అక్కా చెల్లెళ్లు పశువులకు నీళ్లు తాపడానికి సమీపంలోని ప్రశాంత్‌నగర్ గుట్టల మధ్య ఉన్న కుంటలోకి వెళ్లి గల్లంతయ్యారు. సాయంత్రం ఇంటి వచ్చిన మల్లేష్‌కు కుమార్తెలు కనిపించకపోవటంతో చుట్టుపక్కల వెతకగా నీటి గుంత వద్ద చెప్పులు, చున్నీలు కనిపించాయి. అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.



## గరిబోల్ల భూమిపై రియల్ ముఠా

# దేగకన్ను

- ముచ్చర్ల ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వైనం
- కోట్ల రూపాయల విలువగల భూముల్లో కమెర్షియల్ కట్టడాలు
- పేదల భూములే టార్గెట్ గా భూ కబ్జాలకు పాల్పడుతున్న రియల్ మాఫియా
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు, రెచ్చిపోతున్న రియల్ మాఫియా
- చక్రం తిప్పుతున్న ముచ్చర్లకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 26:** నిల్వ నీడలేని నిరుపేద కుటుంబానికి గత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ సాగు కోసం కొంత భూమిని కేటాయించింది. ఇప్పుడు ఆ భూమిపై ఓ పెద్ద మనిషి కన్ను పడింది. ఆ భూమి కోసం పేదరికంలో ఉన్న అమాయకులను ఆసరగా చేసుకొని కోట్లు విలువ చేసే భూమిని అప్పనంగా చేజిక్కించుకోవడానికి పథకం పన్నారు. ఆ రైతు నుండి కోట్లు విలువ చేసే భూమిని అతి చౌకగ కొనుగోలు చేశారు. అసైన్డ్ భూములే లక్ష్యంగా పెట్టుకొని కొందరు రియల్ వ్యాపారులు, ముచ్చర్ల గ్రామానికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి ఈ దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామ శివారులోని 98 సర్వే నంబర్ లోనీ భూమిని అప్పటి ప్రభుత్వం అసైన్డ్ చెయ్యగా

మిగతా 7లో

# దేవుడు లేనిదే జీవుడు లేడు మాధవ సేవగా సర్వ ప్రాణి సేవ చేద్దాం





- జీయర్ స్వామీజీ వెల్లడి ఘన స్వాగతం
- శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి కరకల ములచే
- ఖానాపూర్ లో శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ఠ
- జై శ్రీమన్నారాయణనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణం

**ఖానాపూర్ (క్రైమ్ మిర్రర్):** సృష్టికర్త దేవుడు లేనిదే జీవుడు లేడని మాధవ సేవగా సర్వప్రాణి సేవ చేసి తరించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ లో గల శ్రీ గోదా శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆదివారం విచ్చేశారు ఈ సందర్భంగా స్వామివారిని స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి ఆలయ ప్రాంగణం వరకు ఖానాపూర్ నిర్మల్ మామడ పోన్కల్ వికాస తరంగిణి భక్తులు ఘనంగా మేళ తాళాలతో శ్రీమన్నారాయణ నామస్మరణతో స్వాగతించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన హెూమాలను సందర్శించి స్వామివారి కర కమలములచే గోదా శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టను చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంట్లో దీపం పెట్టి పూజలు నిర్వహిస్తే ఆ కుటుంబంలో దీప కాంతి వలె శాంతి సౌభాగ్యాలు కలిగినట్లే దేవాలయాలు నిర్మించి అందులో వాళ్లకు ఇష్టమైన ఆయా దేవత విగ్రహాలను దీపారాధన చేసి పూజిస్తే ఆ గ్రామాలకు పట్టణాలకు ప్రజల శాంతి సౌభాగ్యాలకు ఆ దేవాలయం నిలయంగా మారుతుందని సూచించారు మనిషికున్న చెడు అహం బావా మార్గాలన మలిచే శక్తి దైవభక్తి ఆధ్యాత్మిక చింతనకే ఉందని తెలిపారు ఆలయాలు నిర్మించడం సంతోషకరమని వద్దిపర్తి వెంకటరమణ సంకల్పాన్ని రూప రెడ్డి అనిత రెడ్డి రూపంలో ఆలయ నిర్మాణ సహకారాలు అందించి సఫలం చేశారని చిన్న జీయర్ స్వామి అన్నారు దినచర్యలో గాలి నీరు అగ్ని శ్వాస నిలుపుకోవడానికి ఎంత అవసరమో ఆ శ్వాసలో భగవత్ ఆరాధన ఎంత ఉంటే అంత ఆనందం తృప్తి జీవితానికి మిగిలిన మిగులుతుంది అన్న జ్ఞానాన్ని మనిషి తెలుసుకోవాలన్నారు ఎంత సంపాదించినా ఎంత చేసినా చివరికి మిగిలేది మంచి జ్ఞాపకాలేనని అన్నారు శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయంలో సంవత్సరాంతం నిత్య పూజ జరపాలని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని పునీతులు కావాలన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ప్రాంత ప్రముఖులు పైడిపల్లి రవీందర్రావు కల్వకుంట్ల నారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కొత్తపల్లి సురేష్ కుమార్ గంగారావు బిసి రాజన్న డాక్టర్ రాము మంత్రరాజ్యం దేవేందర్ వేలాదిమంది చిన్న జీయర్ స్వామి భక్తులు తో పాటు వేద పండితులు వికాస్ అత్తారింటికి సభ్యులు డాక్టర్ దాస్యం విజయ్ కుమార్ కొందుకూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మొబైల్ దొంగ అన్సారీపై చర్యలు తీసుకోవాలి

ఇదిలా ఉండగా సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్య కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తాన్‌బజార్ పోలీసులు 248/2025 సెక్షన్ 304,109,బిఎన్ఎస్ 132 కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ నరసింహా పేర్కొన్నారు. సంఘటన జరిగిన ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో బారికేడ్లను ఏర్పాటు చేసి ఆధారాలు చెదరకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఇసామియాబజార్ టెలివిజన్ గల్లీలోని నిందితుడు ఎక్కిన భవనాలు, ఆయా పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీల డీవీఆర్‌లను సేకరించి నిందితుల కదలికలపై ఆరా తీసేందుకు సీసీటీవీ ఫుటేజీ క్లిప్పులను సేకరిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ నరసింహా కేసు వివరాలను వెల్లడిస్తూ శనివారం సాయంత్రం 4.45 గంటలకు సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యకుమార్ తన అధికారిక వాహనంలో గన్‌మెన్ వీఎస్ఎన్ మూర్తి, డ్రైవర్ సందీప్‌తో బషీర్‌బాగ్‌లో అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్) ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అనంతరం బషీర్‌బాగ్ నుండి తిరిగి వస్తుండగా కోఠి సమీపంలోని ఇసామియాబజార్ వద్దకు చేరుకోగానే అక్కడ డీసీపీ డ్రైవర్ సందీప్ ఆటో(9395)లో నుండి ఓ ప్రయాణికుడి మొబైల్ ఫోన్ లాక్కోవడం చూశానని డీసీపీకి తెలిపారు. దీంతో అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న ఆటోను పట్టుకునే ఉద్దేశ్యంతో ఆటోను అనుసరించమని డీసీపీ డ్రైవర్‌కు సూచించారు.

సుమారు 4.50 గంటలకు ఛాదర్‌ఘాట్ సిగ్నల్ సమీపంలోని ఇసామియా బజార్‌కు చేరుకోగానే మొబైల్ స్నాచర్లను పట్టుకోవాలని తన గన్‌మెన్ వీఎస్ఎన్ మూర్తిని డీసీపీ ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ కారణంగా స్నాచర్ల ఆటో నిలిచిపోయింది. గన్‌మెన్ మూర్తి ఆటోలోని ఓ వ్యక్తిని విజయవంతంగా పట్టుకున్నాడు. పోలీసులు ఒకరిని పట్టుకోవడం చూసిన మిగిలిన ఇద్దరు అక్కడి నుండి ఆటోలో పారిపోయారు. పట్టుబడిన నిందితుడు గన్‌మెన్ మూర్తిని బలవంతంగా తోసివేయడంతో రోడ్డుపై పడిపోయాడు. దీంతో స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రక్రియలో గన్‌మెన్ మూర్తి 9ఎంఎం పిస్టల్ నేలపై పడింది. సిగ్నల్ నుండి టెలివిజన్ గల్లీలోకి పారిపోతున్న మహ్మద్ ఓమర్ అన్సారీని వెంబడిస్తూ డీసీపీ, మూర్తి ఇద్దరు పరిగెత్తారు. ఇలా సుమారు 750 మీటర్ల మేర ఛేజ్ చేశారు. కాగా నిందితుడు ఓ లేన్‌లో ఎటూ వెళ్లడానికి దారిలేకపోవడంతో ఓ రెండస్థుల భవనం ఎక్కి పక్కనే ఉన్న మరో భవనం టెర్రస్‌పైకి దూకాడు. కాగా గన్‌మెన్ మూర్తి కూడా అదే టెర్రస్‌పైకి దూకి నిందితుడిని పట్టుకునే ప్రయత్నం చేయగా నిందితుడు మూర్తిపై కత్తితో దాడి చేసి చంపేందుకు యత్నించాడు. దీంతో మూర్తి.. సార్ ..సార్ అంటూ బిగ్గరగా అరిచాడు. దీంతో కత్తితో మూర్తిపైకి దూసుకొస్తున్న నిందితుడిపై డీసీపీ చైతన్య ఒక రౌండు భుజంపై కాల్పులు జరిపాడు.



# నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**రామకృష్ణాపూర్, (క్రైమ్ మిర్రర్):** బాలసదనము భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ, ఆశ్రయం కొరకు ప్రభుత్వం 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనము భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ గుత్తేదారుల సమన్వయంతో నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బెజ్జూర్ లో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం .. ఎస్సై సర్తాజ్ పాషా....

**(క్రైమ్ మిర్రర్):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎస్సై సర్తాజ్ పాషా తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సాయంకాలం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున యువకులు, వ్యాపారులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎస్ఐ కోరారు.

## అనారోగ్యంతో మృతి చెందిన డోంగ్రిఅరుణ్ డిగ్రీ కాలేజీ పూర్వ స్నేహితులు వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం కల్పిస్తూ

**సిర్పూర్ (టి) అక్టోబర్ 26,(క్రైమ్ మిర్రర్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని జై భీమ్ నగర్ కు చెందిన డోంగ్రి అరుణ్ అనారోగ్యంతో గత నెల 17వ తేదీన స్వర్గస్తులైన విషయా న్ని తెలుసుకున్న డోంగ్రి అరుణ్ డిగ్రీ పూర్వ స్నేహితులు వారి ఇం టికి చేరుకొని వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మా స్నేహితుడు డోంగ్రి అరుణ్ మృతి చెందడం జీర్ణించుకోలేదని మా యొక్క స్నేహితుడు అరుణ్ కోల్పోవడం బాధాకరమని వారు లేని లోటును జీర్ణించుకోలేని స్వ ర్గస్తులై డోంగ్రే అరుణ్ ఇక మా మధ్య లేనప్పటికీ మా మదిలో ఎప్పటికీ శాశ్వతంగా నిలిచి ఉం టారని.వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు,ధైర్యంగా ఉండాలని మేము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. డోంగ్రి అరుణ్ పూర్వ స్నేహితులైన విజయ్,హబీబ్, శ్రవణ్,గుణవం తు,శ్రీనివాస్,మల్లేష్, లింగమూర్తి, కుమారస్వామి,మల్లేష్, వారి భార్య పిల్లలకు ఓదార్చి ధైర్యం కల్పించారు.అనంతరం 25 కేజీల బియ్యం బస్తా తో పాటు,15 వేల రూపాయల ఆర్థిక సాయం అందిం చారు. వారు మాట్లాడుతూ! దాత లు ముందుకు వచ్చి అనారోగ్యం తో మృతి చెందిన డోంగ్రే అరుణ్ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.



# పెన్షనర్ల చలో హైదరాబాద్






నవంబర్ 7న

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని దర్శిస్తూ నవంబర్ 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే కృష్ణయ్య ఎం సుబ్బయ్య తెలిపారు. ఆదివారం పెన్షనర్స్ భవన్లో రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన నగర కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2024 మార్చి నుండి రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించకుండా కాలయాపన చేస్తూ పెన్షనర్లకు రావలసిన కరువు భత్యం డియర్ నెస్ అలవెన్స్ చెల్లించకుండా ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ విధానాన్ని నిరసించారు. పెన్షనర్లకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించి ఆరోగ్య కార్డులను అన్ని ఆసుపత్రులలో ఉపయోగపడే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేనందున రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని పెన్షనర్లు నవంబర్ 7న పెద్ద ఎత్తున హైదరాబాదులో ప్రదర్శన ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పెన్షనర్లందరూ పాల్గొనాలని తెలిపారు. అనంతరం ఖమ్మం నెహ్రూ నగర యూనిట్ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా పి బసవరావు. రాయల వెంకటనారాయణ టి జనార్దన్ వ్యవహరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాధాకృష్ణ కార్యదర్శిగా దొడ్డ రమేష్ అసోసియేట్ అధ్యక్షులుగా మల్లెల శంకర్రావు ఆర్థిక కార్యదర్శిగా భానోత్ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా బి కోటేశ్వరరావు. తుమ్మల రజిని. సహాయ కార్యదర్శిగా ఆంజనేయులు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వై నరసింహారెడ్డి ప్రచార కార్యదర్శిగా రామస్వామి జిల్లా కౌన్సిలర్స్ గా కె రామ్మోహన్ రావు పి నాగార్జున ఎన్ వరలక్ష్మి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ పూర్ణచంద్రరావు కాజా మొయినుద్దీన్ . సి బాబురావు. ఉపేందర్ రావ్ డీకే శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బుక్కా సత్యనారాయణ కు తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారం ప్రధానం

బుక్కా సేవలను కొనియాడిన అతిధులు



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయము లో జాతీయ కవి సమ్మేళనం తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో రచయిత్రి అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ధనసి ఉషారాణి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం వి రత్నం అంతర్జాతీయ తెలుగు కళరత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ పురస్కారం ఖమ్మం ప్రముఖ కవి రచయిత నంది అవార్డు గ్రహీత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి చేతుల మీదుగా శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వికాస వేదిక సాహితీ సంస్థ లెనిన్ శ్రీనివాస్ ప్రముఖ రచయిత్రి ఉరిమల సునంద చేబ్రోలు రామకోటేశ్వరరావు వారి చేతుల మీదుగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కవి బుక్కా సత్యనారాయణ కరోనా సమయంలో మృతిచెందిన వారిని ఖననం చేయుట చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్య సదుపాయాలు ఇప్పించడం కరోనా పరిస్థితిలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలలో విరివిగా పాల్గొని మరియు అనాధలకు అన్నదానం వివిధ సేవా రంగాలలో సేవలందించడం మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి తన సేవలు అందించి ఇప్పుడు నంది అవార్డు డాక్టరేట్ తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారం అవార్డు ఇలా ఎన్నో పెద్దల సమక్షంలో సాహితీ పురస్కారాలు, అందుకోవటం నిజంగా గర్వించదగ్గ విషయమని ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# సి ఐ టీ యు మండల కన్వీనర్ గా తుర్కపల్లి సురేందర్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** శనివారం దేవి శ్రీ ఫంక్షన్ హాల్ వలిగొండలో జరిగిన సిఐటియు వలిగొండ 11 వ మండల మహాసభలో మండల కన్వీనర్ గా తుర్కపల్లి సురేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న సంఘటిత రంగ కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన కార్మికులకు అందుబాటులో ఉండి కార్మికుల సమస్యల పరిష్కరించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం లో లేనప్పుడు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేదిక ల ద్వారా సభల ద్వారా అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకిరాగానే వాగ్దానాలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు కార్మికుల పక్షాన సిఐటియుగా పోరాటాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. మండల కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు వివిధ రంగాల కార్మికులకు ధన్యవాదాలు తెలియజేశారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కీ.శే సిలివేరు చంద్రశేఖర్,కీ.శే కంబాలపల్లి నరేష్ ల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. మనం చేసే రక్తదానం ఆపద సమయాల్లో మరొకరికి సహాయపడుతుందని అన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు.రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని ఈ సందర్భంగా యువశక్తి యువజన సంఘం కి అభినందనలు తెలిపారు.సంఘం అధ్యక్షులు ఐలపురం నరేష్ మాట్లాడుతూ మా సంఘం సభ్యులు కీ.శే లు ఎస్. చంద్రశేఖర్, కె.నరేష్ ల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ, ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కాగా నల్లగొండ అపర్ణ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి మద్దిమధు, కార్యనిర్వాహక అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శి చింతపల్లి ప్రవీణ్, కోశాధికారులు సిలివేరు పరమేష్,బొడ్డుపల్లి శ్రీను, బొడ్డుపల్లి ఉపేందర్, సభ్యులు ఆవుల మహేష్, నిమ్మనగోటి శ్రీనివాసు, ఏరుకొండ వెంకటేష్,సిలివేరు రిశ్వంత్, యాదాసు రామ్,బోడిగే శ్రవణ్, కంబాలపల్లి ప్రవీణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న భాస్కర్ గౌడ్

**పరిగి క్రైమ్ మిర్రర్:** పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన గార్లపల్లి భీమయ్య కుమార్తె వివాహం కొడంగల్ పట్టణంలో జరిగింది. ఈ వివాహానికి ఐనాపూర్ గ్రామ ప్రజా సేవకుడు భాస్కర్ గౌడ్, నాయకులతో కలిసి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు వెంకటయ్య, అంజిలయ్య ఎర్ర రాములు ఏర్పుల నర్సిములు గుడ్డ రాములు, చాకలి గోపాల్, నల్ల రాజు,, పొట్ట అంజిలయ్య, గార్లపల్లి మల్లన్న, రాములు, పొట్టా వెంకట్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జాబ్ డ్రైవ్ కార్యక్రమం

**విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం**

**సంస్థాన నారాయణపురం, అక్టోబర్ 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జాబ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ ఉద్యోగ మేళా అక్టోబర్ 27న సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని నిర్మాణ్.ఆర్గ్ సంస్థ ఆధ్వర్యంలో, ప్రభుత్వ జూనియర్ కాలేజీ సంస్థాన్ నారాయణపురం సహకారంతో నిర్వహిస్తున్నారు. అర్హతలు: ఏదైనా డిగ్రీ, పీజీ, డిప్లొమా, ఐటీఐ 10వ తరగతి, ఇంటర్ ఉద్యోగావకాశాలు: వాయిస్ ప్రాసెస్, మాన్యుఫాక్చరింగ్, మెడికల్,బ్యాంకింగ్ క్రైటీరియా: ఫ్రెషర్ లేదా అనుభవం ఉన్న పురుషులు / మహిళలు అందరూ దరఖాస్తు చేయవచ్చు. వయసు పరిమితి: 18 నుండి 28 సంవత్సరాలు. (తప్పనిసరిగా తీసుకురావలసిన పత్రాలు ): 1. బయోడేటా (3 కాపీలు) 2. విద్యా సర్టిఫికేట్ల జిరాక్స్ ప్రతులు 3. ఆధార్ కార్డు జిరాక్స్ 4. రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు స్థలం: ప్రభుత్వ జూనియర్ కాలేజీ, సంస్థాన నారాయణపురం, యాదాద్రి భువనగిరి జిల్లా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉద్యోగం పొందడానికి విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు ఈరన్ శారద దశదినకర్మ....



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ కు చెందిన ఈరన్ శారద గారి అను వ్యక్తి 19-10-2025 నాడు మరణించారు. కాగా నేడు తేదీ 27-10-2025 సోమవారం నాడు మధ్యాహ్నం 12:30 నీ “ల కు తాను దశదినకర్మ కార్యక్రమాన్ని మాదాపూర్ లో నీ మా గృహ స్థలం నందు కార్యస్థలం జరుగుతుందని ఈరన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తెలిపారు.

# కేరళ రాష్ట్రంలో మహిళ అదృశ్యం... గంటల వ్యవధిలో చేదించిన బాలానగర్ పోలీసులు

- శభాష్ పోలీస్.. అంటూ కొనియాడిన కేరళ పోలీస్ బృందం...!
- బాలానగర్ పోలీసుల అద్భుత సమన్వయంతో మిస్సింగ్ కేసు సుఖాంతం
- సైబరాబాద్ పోలీసుల సాంకేతిక పరిజ్ఞానంపై ప్రశంసలు



**బాలానగర్, అక్టోబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** కేరళ రాష్ట్రం ఆలప్పుళ జిల్లా, నూరానాడ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక మహిళ అదృశ్యం కేసు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్‌లో సుఖాంతమైంది. తన భార్య కనిపించడం లేదంటూ ఓ రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కేరళ పోలీసులు, దర్యాప్తులో భాగంగా సేకరించిన సాంకేతిక ఆధారాల ద్వారా ఆ మహిళ ఆచూకీ హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. దీంతో కేరళ పోలీస్ సిఐ నేతృత్వంలో రాజేష్, జాయిష్, రీజని అనే నలుగురు కేరళ పోలీసు సిబ్బంది మఫ్టీలో శనివారం హైదరాబాద్ చేరుకున్నారు. వారు బాలానగర్ సీఐ టి. నరసింహ రాజును కలిసి విషయం వివరించి తమకు సహాయం చేయాల్సిందిగా కోరారు. ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు వెంటనే స్పందించి సిబ్బందిని కేరళ బృందానికి సహాయకులుగా కేటాయించడమే కాక, సాంకేతిక అంశాల్లో కీలక సహకారాన్ని అందించారు. రెండు రాష్ట్రాల పోలీస్ శాఖలు అత్యున్నత సమన్వయంతో పనిచేయడంతో, గంటల వ్యవధిలోనే అదృశ్యమైన మహిళ ఆచూకీ లభించింది. పోలీసులు ఆ మహిళను ప్రోటోకాల్ ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో హాజరుపరిచి అనంతరం కేరళకు తరలించారు. కీలకమైన ఈ కేసులో చివరి నిమిషంలో సహాయం కోరినప్పటికీ, బాధ్యతగా తీసుకుని సహకరించిన బాలానగర్ పోలీసులకు కేరళ పోలీసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. “నిమిషాల వ్యవధిలోనే కేసు పరిష్కారం కావడం ఎంతో సంతోషకరం” అని బాలానగర్ సీఐ నరసింహ రాజు తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ ఆపరేషన్‌లో గ్రౌండ్ లెవెల్‌లో కీలకపాత్ర పోషించిన ప్రతి పోలీసు సిబ్బందిని కేరళ బృందం ప్రశంసించారు.

# సమాజ అభివృద్ధిలో జాతీయ సేవా పథకం కీలక పాత్ర పోషిస్తుంది : పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల నాదర్ గుల్ అంబేద్కర్ నగర్ లోని మండల పరిషత్ పాఠశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (జాతీయ సేవా పథకం) ప్రత్యేక క్యాంపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనడం చాలా స్ఫూర్తి దాయకమని అన్నారు. విద్యార్థి దశనుండే విద్యార్థులు, ఉత్తమ బాధ్యతయుతమైన పౌరులుగా మారడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. స్వచ్ఛంద సేవకులు, విభాగాలుగా ఏర్పడి స్వచ్ఛభారత్ డ్రైవ్, చెట్ల పంపకం, ఆరోగ్యం పట్ల అవగాహన ర్యాలీలు, గ్రామాలలో, పట్టణాలలో అభివృద్ధి చేసుకోవడానికి ప్రజలకు వారంరోజుల పాటు అవగాహన కల్పిస్తారని అన్నారు. సమాజం అభివృద్ధిలో ఎన్ ఎస్ ఎస్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు చైర్మన్ బంగారి బాబు, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, వల్లపు సుభాన్ యాదవ్, బంగారి అశోక్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ఎస్ వెంకట్ రెడ్డి, శివ, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది

**టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని ఈ అభివృద్ధిని కొనసాగించేలా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్, కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా ఆదివారం మధురానగర్ డివిజన్ లో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హాజరయ్యారు. ఆయనతోపాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ అండగా ఉంటుందని వారి సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కార్యకర్తలు నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



# చిన్న నాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన


**1994-95 స్నేహబంధం టీం**

**సంస్థాన్ నారాయణపూరం, అక్టోబర్ 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రానికి చెందిన రాపోలు రాజేష్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి చిన్న నాటి మిత్రులు 1994-95 ఎస్ఎస్సి స్నేహబంధం టీం రాపోలు రాజేష్ కుటుంబానికి ఆదివారం రోజున మిత్రులు అందరు కలిసి104500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం రాజేష్ కూతురు మౌన్యశ్రీ పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. డిపాజిట్ పాస్ బుక్ ని రాజేష్ కుటుంబానికి వారి నివాసంలో అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో తోటి మిత్రులు పున్న%శీ%యాదగిరి, పొట్ట సత్తయ్య గౌడ్, సురుకంటి రాజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వందనపు నాగేష్, బద్దుల మల్లేష్ యాదవ్,వీరమల్ల అంజయ్య గౌడ్, పిన్నింటి రామిరెడ్డి, పోలోజు వెంకటాచారి, ఈదులకంటి కైలాసం గౌడ్, కొంద్రు మహేష్, సురపల్లి శ్రీనివాస్,శానాజ్ బేగం తదితర చిన్న నాటి మిత్రులు పాల్గొన్నారు.

# ముదిరాజులపై భంగపాటును సహించం

**ముదిరాజ్ ల హక్కుల సాధనకు నిరంతర ఉద్యమం జాతి అభ్యున్నతే ధ్యేయం**

**ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లల్లు ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** ముదిరాజులపై భంగపాటును సహించమని, ఆత్మగౌరానికి దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే తిరిగి బుద్ధి చెప్పాల్సి ఉంటుందని, అది మంత్రులైన ఇతర కుల సంఘాల పెద్దలైన మర్యాద ఇచ్చిపుచ్చుకోవాలని, రాష్ట్రంలో మెజార్టీగా ఉన్న ముదిరాజుల హక్కుల సాధనకు నిరంతర ఉద్యమం చేయడం తమ కర్తవ్యం మనీ, జాతి అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతామని, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లల్లు ముదిరాజ్ పైల్వాన్ ఆదివారం స్పష్టం చేశారు. బి సి డి నుండి ఏలోకి మార్చే వరకు తమ పోరాటం ఉంటుందని, దీనివల్ల ముదిరాజు యువత ఉద్యోగ ,ఉపాధి ,రక్షణ ,విద్య ,ఆర్థిక స్వాలంబనను కోల్పోతున్నారని సాధన దిశగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. పళ్ళ తోటలో మత్స్య సంపద సౌకర్యాలకు రుణాలు వస్తువులను, సబ్సిడీల కింద తమ కులస్తులకు అందించాలని దానికోసం మంత్రి శ్రీహరి ద్వారా విన్నవించనున్నట్లు లల్లు చెప్పారు. హక్కుల సాధన కోసం చిత్తశుద్ధితో ముందు కదులుతామని ముదిరాజ్ కులస్తులు సైతం సంఘటితంగా తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# 1820 సర్పంచ్,808 ఎంపిటిసి,79 జడ్పిటీసి లను కేటాయించాలన్న సంగెపు ఎల్లన్న

**ఎబీడీఇ రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించాలి తంగళ్లపల్లి తిరుపతి**

**రజకులను కార్మికులుగా గుర్తించాలి సంగం లక్ష్మణ్**

**మంచిర్యాల, అక్టోబర్ 26(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం పెంచే ఎన్నికలకు పోవాలని సంగెపు ఎల్లన్న అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు సంగం లక్ష్మణ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దొడ్డిపల్లి శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి నాయకుల సమావేశానికి రాష్ట్ర యూత్ గౌరవ అధ్యక్షులు సంగెపు ఎల్లన్న, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ 23 శాతం రిజర్వేషన్ ఉన్నప్పుడు 7 శాతం ఉన్న బీసీ ఏ కు 42 శాతం పెంచే ఎన్నికలకు పోవాలని బీసీ ఏ రిజర్వేషన్ 14 శాతం పెంచి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఏబిడిఇ పరంగా రిజర్వేషన్ పెంచుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్ర వ్యాప్తంగా 13003 ఉండగా 1820 సర్పంచ్,5773 ఉండగా 808 ఎంపిటిసి, 565ఉండగా 79 జడ్పీటీసీ బీసీ ఏ కు సీట్లు కేటాయింపు జరగాలని వారన్నారు. రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి మాట్లాడుతూ గంపగుత్తగా బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తే అణగారిన వర్గాలు నష్టపోతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏబిడిఇ పరంగా



రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు సంగం లక్ష్మణ్ మాట్లాడుతూ రజకులు 12 గం.లు చాకిరేవులో పనిచేస్తున్నప్పటికీ ఎందుకు కార్మికులుగా గుర్తించడం లేదో ప్రభుత్వం చెప్పాలని ఆయన అన్నారు.కాబట్టి తక్షణమే కార్మికులుగా గుర్తించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు కంచర్ల కొమురయ్య , జిల్లా ఉపాధ్యక్షులు కోలిపాక రమేష్ జిల్లా కార్యదర్శి తాడూరి శంకర్, ఓరుగంటి ఎల్లయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి రాసమల్ల కుమార్, జిల్లా కోశాధికారి నస్పూరి అంకన్న, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు చంద్రగిరి చంద్రమౌళి,పారెపల్లి మల్లయ్య,మొగుల్ల రాజయ్య,గంగిపల్లి ఎల్లయ్య,పస్పునూటి కుమారస్వామి, గుమ్మడి అంకుశ్,ముప్పు రాజమల్లు,అన్నారపు శంకరయ్య తదితరులు పాల్గొన్నాచరు

# కామ్రేడ్ మహబూపాషా, నరహరి పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం : గోరెంకల నర్సింహా

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఉద్యమ వీరులు కామ్రేడ్ పాషా, నరహరి 36వ వర్ధంతి సందర్భంగా బాలాపూర్ చౌరస్తా లో సిపిఎం బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గోరెంకల నర్సింహా హాజరై అయినా వారి ఫొటోలకు పూల మాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించి మాట్లాడుతూ కామ్రేడ్ పాషా నరహరి పేద ప్రజలకు కూడా గూడు గుడ్డ కావాలని, విద్యార్థులు చదువుకోవడానికి కాలేజీలు ఇబ్రహీంపట్నంలో ఉండాలని పోరాటాలు చేస్తు కమ్యూనిస్ట్ భావజాలన్ని విశ్రుత పరచడమే కాకుండా పేదలకు అండగా ఉండేది ఎర్రజండ అని తెలిపారు. పేదలు అనేక గ్రామాలలో పేదలకు భూములు పంచారు ఆలా జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీని పెంచాడు ఇలాంటి సందర్భంలో కాంగ్రెస్, బిజెపి కుట్రలు పన్ని అర్ధరాత్రి మంచాల మండలం లింగంపల్లి గెట్ వద్ద అతి కిరతకంగా గొడ్డల్లతో నరికి పెట్రోల్ పోసి తగలబెట్టారు వాళ్ళని చంపితే ఎర్ర జెండా లేకుండా పోతుందని కలలు కన్నారు కానీ నేటికీ రాష్ట్రలో దేశంలో ఎర్ర జెండా సిపిఎం పార్టీ విస్తరించి పేదలకు అండగా ఉండి ఉద్యమాలు చేస్తుందని పాషా నరహరి ల పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేస్తామని బాలాపూర్ మండలంలో కూడా పెదల భూములు లాగుకుంటున్నారని



మండలంలో అనేక సమస్యలు దర్శనం ఇస్తున్నాయి ఆ సమస్యలపై ఎర్రజండ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలాపూర్ మండల సీనియర్ నాయకులు సుంకోజు యాదగిరి చారి, మండల నాయకులు శేఖర్ యాదవ్, విజయ్ కుమార్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పేరె రమేష్ - సరిత దంపతుల కుమార్తె అలేఖ్య- అబినాష్ దంపతుల వివాహము కె ఆర్ సి గార్డెన్ దండు మల్కాపురంలో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో ఇరుకుల్ల ప్రేమ్ చందర్, పేరే శేఖర్, కాలే కోటీ, వెంకం భాయి తండ మాజీ



సర్పంచ్ పాండు నాయక్, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు గొల్లూరి యాదగిరి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, ధాత్రిక్ సత్తి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్

**మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి**

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ తో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. వారితో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. యూసఫ్ గూడా డివిజన్ కృష్ణ నగర్ ఎల్ఎన్ నగర్ నందు ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ప్రజలు మోసపోయారని అన్నారు. మహిళకు 2500, పెంక్షన్ 4000 తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టిందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి వారికి సైతం మొండి చేయి చూపించిదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు



ఇచ్చిన పథకాలు మాగంటి గోపినాథ్ గారు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే రౌడీలు పెత్తనం చెలయిస్తారని ప్రజలు ఆ తప్పు చేయవద్దని మాగంటి సునీత గోపినాథ్ ని గెలిపించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని గోపినాథ్ రుణం తీర్చుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు.

# దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి - బోయ లింగస్వామి మాదిగ**

**చౌటుప్పల్, అక్టోబర్ 26(క్రైమ్ మిర్రర్):** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయ్ పై జరిగిన దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నామని సనాతన ధర్మం పేరిట ఒక ఉగ్రవాది అవమానకరమైన రీతిలో సీజె పై పాదరక్ష విసరడం సభ్య సమాజం తలదించుకునే అంశం అని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు అలాగే సనాతన ధర్మాన్ని మోస్తున్నాం అని చెప్పే దుర్మార్గ



మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టెందుకు నవంబర్ 1 వ తేదీన హైదరాబాద్ వేదికగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని గౌరవించే మేధావులు ప్రజాస్వామిక వాదులు ప్రజలు లక్షలాది తరలిరావాలని కోరుతున్నాము అలాగే గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై రాజ ద్రోహం కేసు వెంటనే నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం

# గ్రూప్-2లో ఉద్యోగం సాధించిన చీర్నేని రాజశేఖర్ పటేల్ కు సన్మానం....!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** బీర్పూర్ మండల కేంద్రనికి చెందిన బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ బిడ్డ చీర్నేని రాజశేఖర్ పటేల్ గ్రూప్ 2 ఫలితాలు ఎంపిఓ(%వీూా%) ఉద్యోగం సాధించినందుకు జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చీర్నేని రాజశేఖర్ ని సన్మానించి అభినందించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గతంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన. చీర్నేని రాజశేఖర్ పటేల్ కి అభినందనలు. తల్లిదండ్రుల కష్టానికి తగిన ఫలితం ఒక్క చదువుతూనే సాధ్యమవుతుందని అన్నారు. ఇప్పుడున్న యువత రాజశేఖర్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.

తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తి కొన్ని రోజులే ఉంటుందని చదువు ఎప్పటికీ శాశ్వతంగా ఉంటుందని అన్నారు. పెద్దరికం నిర్మూలించేది చదువు ఒక్కటే అని అన్నారు. బీసీలు అందరూ ఐక్యంగా ఉండి బిసి రిజర్వేషన్ ల కోసం పోరాడాలని అన్నారు. ప్రతిభ ఉన్న మున్నూరు కాపు విద్యార్థులకు మున్నూరు కాపు సంఘం తరపున ఎప్పుడు అండగా ఉంటామని ఈ




సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్ పటేల్. మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్ పటేల్లి, మాజీ ఎంపీపీ మసర్థి రమేష్, ఎర్ర నర్సన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిక్రం రవీందర్ ,రామచంద్రం,మాజీ ఉపసర్పంచ్ హరీష్, అప్పాల జలంధర్ , చల్ల రాము , లక్ష్మణ్, చీర్నేని రవి, నూర వినోద్, చీర్నేని మహేష్ , మ్యాడ మహేందర్, అప్పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారం

**అడుగడుగునా నవీన్ యాదవ్ కు ప్రజల నీరాజనం**

**కూకట్ పల్లి, అక్టోబర్ 26 (క్రైమ్ మిర్రర్):** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా ఘనవిజయం సాధించడమే కాకుండా అత్యధిక మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపు పొందడం ఖాయమని బండి రమేష్ తెలిపారు.



# అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడనే నేపంతో ఇనుపరాడుతో దాడి

**సాంకేతిక ఆధారాలతో కేసును చేదించినట్టు సమాచారం**


**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) రాచకొండ కమిషనరేట్ :** మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసిన మీర్ పెట్ పోలీసులు సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితురాలిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితురాలు భర్తను తానే హత్య చేసినట్టు ఒప్పుకున్నట్టు సమాచారం. జిల్లెలగూడలోని సాయి నగర్ కాలనీలో నివసిస్తున్న అల్లంపల్లి విజయ్ కుమార్ (42) ఆటో డ్రైవర్గా పనిచేస్తుండగా, ఆయన భార్య సంధ్య మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేసే వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య కొంతకాలంగా విబేధాలు కొనసాగుతున్నాయి. విజయ్ కుమార్ భార్య ప్రవర్తనపై అనుమానం వ్యక్తం చేయడంతో తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో అక్రమ సంబంధానికి అడ్డుగా మారాడనే కోపంతో సంధ్య సోమవారం తెల్లవారుజామున నిందితురాలు భర్త నిద్రలో ఉండగా ఇనుపరాడుతో తలపై దాడి చేసి హతమార్చింది. అనంతరం మృతదేహాన్ని ఇంటి ముందు పడేసి, అనుమానాస్పద మృతిలా నాటకం ఆడినట్లు పోలీసులు సమాచారం.



# కార్యకర్త కుమార్తె పెళ్లికి అన్నీ తానై నిలిచిన-

**మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త, పార్టీకి అనేక ఏళ్లుగా సేవలందిస్తున్న పేరె రమేష్ కుమార్తె వివాహానికి అన్ని తానై అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, వివాహ ఏర్పాట్లు,అతిథుల ఆతిథ్యం,వేదిక అలంకరణ వంటి అన్ని అంశాలను స్వయంగా పర్యవేక్షించి,ఏర్పాటు చేయించాడు. వివాహ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. పెళ్లి వేడుకకు హాజరైన స్థానిక నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సహాయస్ఫూర్తిని ప్రశంసించారు. పేరె రమేష్ కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.



# గరీబోళ్ల భూమిపై "రియల్ ముఠా" డేగ కన్ను



ఆభూమి అను వంశీకంగా వచ్చిన ఊట్ల బాలమణి కి 98/74/2 నెంబర్ గా కేటాయించింది. అదే భూమిలో వ్యవసాయం చేసుకుంటూ బతకాలని కేటాయించారు. ఈ భూమి మల్కాపూర్ నుండి పటాన్ చెరు కు వెళ్ళే ప్రధాన రహదారి కి అనుకొని ఉంది. ప్రస్తుతం అక్కడ ఎకరం భూమి మూడు కోట్ల పైన మార్కెట్ ధర పలుకుతుంది. దీంతో కొన్ని రోజుల క్రితం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఓ స్థానిక ప్రజా ప్రతినిధి చేతులు కలిపి కోట్ల విలువ చేసే అసైన్డ్ భూములను కైవసం చేసుకొన్నారు. కాగ 98 సర్వే నంబర్ లోని 20 గుంటల భూమి లో ఇప్పటికే కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఓ స్థానిక ప్రజా ప్రతినిధి రియల్ ఎస్టేట్ వారితో కలసి బోరు వేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత జరుగు తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది. 98 సర్వే నంబర్ లో ఉన్న మరి కొందరికి పాసు పుస్తకాలు ఉన్నా భూమి లేదు. ప్రస్తుతం పేదలకు ఇళ్లు కట్టుకోవడానికి కూడా స్థలాలు లేక కిరాయి ఇండ్ల లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. మరి కొందరు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా వారికి కట్టుకోవడానికి స్థలం లేక ఇల్లు నిర్మించుకోలేక పోతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, కబ్జా కారులకు మాత్రం కోట్ల రూపాయల విలువచేసే భూములు సునాయసంగా దొరుకుతున్నాయి. మండల పరిధిలోని అనేక చోట్ల అసైన్డ్ భూముల మీద ప్రజా ప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడిందంటే పేదల భూములు వారి హస్తగతం కావాల్సిందే. పేదల కోసం ఇచ్చిన భూములు వారి అవసరాలకోసం వారి దీన స్థితిని చూసి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ భూమికి కంచ వేసి కోట్ల రూపాయల కు అమ్మి వేస్తున్న సంఘటనలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. ఇలా అతి చౌక గా కొట్టేసిన భూములను కోట్లల్లో అమ్మి అక్రమంగా సంపాదిస్తున్నారు. అసైన్డ్ భూములు అమ్మినా కొన్నా చట్టరిత్యా నేరం అని తెలిసి నా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థానిక ప్రజా ప్రతినిధులు భూములను కొల్లగొట్టడం మానడం లేదని మండలంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపు కొని ఈ దందా జోరుగా కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్‌దే

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

**గండిపేట(క్రైం మిర్రర్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతాగోపినాథ్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. మున్సిపాలిటీ నాయకులు మాగంటి సునీతాగోపినాథ్‌కు మద్దతుగా ఆదివారం షేక్‌పేట్ డివిజన్‌లో పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు. బూత్ 24 లో నాయకులు జిషాన్, అజయ్, రూపా, బిందు, అశోక్, రవి, సాగర్, శ్రీకాంత్, రమేష్ పాల్గొనగా, 25 లో స్థానిక నాయకులు రవి, దాస్, ఆసిఫ్, ఇబ్రహీం, గుట్టమేది నరేందర్, షేక్ ఆరీఫ్, కిరణ్, బాబురావు, 26 లో స్థానికులు అంకమ్మ, జ్యోతి, పుష్ప, రాధిక, స్వప్న, వాసవి, వసంత్, నాయకులు ప్రభు, దేవి ప్రియా, 29 లో స్థానికులు వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్ లతో పాటు సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేశ్, తిరుపతి, శకీలా రెడ్డి, 30 లో వెంకటయ్య, మల్లేష్, యాది రావు, రత్నం, మొగిలి, ఎస్. మూర్తి, ఎస్. యాదగిరి, నవీన్ ఆలస్యం, శ్రీకాంత్ ఏరుపుల, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నార.





# పేద వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలి

**ప్రమాదవశాత్తు చాయ్ సామాగ్రీ అందజేత**

**గండిపేట(క్రైం మిర్రర్):** పేద వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని బొర్ర రాందాస్ ముదిరాజ్, బొర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌లు పేర్కొన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పద్మశ్రీహిల్స్‌లో రాములు తన భార్య, ఇద్దరు ఛాయ్ అమ్ముతూ జీనం సాగిస్తున్నారు. ఈ నెల 17వ తేదీన ప్రమాదవశాత్తు రాత్రి వేళ చాయ్ బండి కాలిపోయింది. ఈ విషయాన్ని సంఘం సభ్యుల దృష్టికి తీసుకురావడంతో తనవంతు సహాయంగా చాయ్ సామగ్రి ఇవ్వాలని సంఘం నిశ్చయించింది. ఈ మేరకు ఆదివారం పెద్దల సమక్షంలో బొర్ర రాందాస్‌ముదిరాజ్ బొర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అధ్యక్షులు కావలి పాండుముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య ఆధ్వర్యంలో సామగ్రి ఇవ్వటం జరిగిందన్నారు.

# అయ్యప్ప మహాపడి పూజ

**అయ్యప్ప స్వామి మహాపడి పూజలో స్వాములు**

**గండిపేట(క్రైం మిర్రర్):** అయ్యప్ప స్వామి మహాపడి పూజ ఆదివారం ఘనంగా జరిగింది. అత్తాపూర్, కర్మన్‌ఘట్, బాలాపూర్ నుంచి హరిహర క్షేత్రం ఆధ్వర్యంలో శబరిమలై పాదయాత్ర 160 మంది స్వాములతో బయలుదేరి వెళ్లారు. ఆదివారం స్వాములంతా కలిసి కర్నూల్ చేరుకోని పడిపూజలో పాల్గొన్నారు. దారిలో ఏ అడ్డంకులు కలగకుండా స్వామి వారు చల్లగా చూడాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు.





# డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో పాల్గొనాలి

**సింగరేణి పెన్షన్ దారులకు బిఎంఎస్ నాయకుల విజ్ఞప్తి**

**మంచిర్యాల ,26,అక్టోబర్ (క్రైమ్ మిర్రర్):** డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో పాల్గొనాలని , సింగరేణి పెన్షన్ దారులకు సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బి.ఎం.ఎస్ ప్రధాన కార్యదర్శి ఎం రమాకాంత్, గౌరవ సలహాదారు పులి రాజిరెడ్డి లు కోరారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ విశ్రాంత కార్మికులు లైవ్ సర్టిఫికెట్ సమర్పిస్తేనే పెన్షన్ పొందుతారని, దేశంలో దాదాపు నాలుగు కోట్ల 50 లక్షల కార్మికులు ఈ సర్టిఫికెట్లు సమర్పించవలసి ఉంటుందని, చదువు లేని కార్మికులు సరియైన సమయంలో సరైన పద్ధతిలో ఈ సర్టిఫికెట్ ను సమర్పించని కారణంగా పెన్షన్ పొందలేకుండా పోతున్నారని కేంద్ర ప్రభుత్వ పరశీలనలో తేలినట్లు వారు తెలిపారు. పెన్షన్ పొందుతున్న కార్మికులందరికీ ప్రతి నెల పెన్షన్ లభించడం కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సుమారు 2000 కేంద్రాలను ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ తీసుకుంటున్నదని, ఇందులో భాగంగా సింగరేణిలో కూడా నవంబర్ 3 నుంచి నవంబర్ 28 వరకు ఏరియా లవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు . ఈ స్పెషల్ డ్రైవ్ సీఎంపిఎఫ్ ,గోదావరిఖని రీజనల్ కమిషనర్ హరిపచౌరి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. రామగుండం ఒకటవ డివిజన్లో నవంబరు 3, 4 తేదీల్లో, అలాగే రామగుండం రెండవ డివిజన్లో నవంబర్ 6, 7 తేదీల్లో, నవంబరు మూడవ డివిజన్లో నవంబర్ 10, 11 తేదీల్లో, హైదరాబాదు అలాగే శ్రీరాంపూర్ ఏరియాలలో నవంబర్ 12, 13 తేదీల్లో మందమరిలో నవంబర్ 17 ,18 తేదీల్లో బెల్లంపల్లిలో నవంబర్ 19, 20 తేదీల్లో, భూపాలపల్లి లో నవంబరు 24, 25 తేదీల్లో, పకీలపల్లిలో నవంబర్ 26 అలాగే గోదావరిఖని సీఎం పీఎఫ్ కార్యాలయంలో నవంబర్ 3 నుంచి అదే నెల 28 వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తారని వివరించారు. పెన్షన్ తీసుకుంటున్న రిటైర్డ్ కార్మికులు ఈ తేదీలలో ఎక్కడైనా ఈ సదుపాయాన్ని వినియోగించు కోవచ్చని, డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ సెల్ ఫోన్ లో పొందడం ఎలా అనే విషయాలను కూడా తెలియపరుస్తారని, ముందు ముందు పెన్షన్ ఎవరు, ఎవరి సహాయం లేకుండా తనకు తానే డీఎల్సి తీసుకునే వీలుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కార్యకర్తలకు కూడా పిలుపునిచ్చారు. ఈ లైవ్ సర్టిఫికెట్ పొందడానికి వారి పిపిఓ కాగితము, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ , అలాగే మొబైల్ ను వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

**మెడికల్ కార్డు రెన్యూవల్ ను కూడా**

డిజిటల్ లైవ్ సర్టిఫికెట్తో మెడికల్ కార్డు రెన్యూవల్ ఉంది కనుక దానిని కూడా రెన్యువల్ చేయాలని సింగరేణి అధికారులకు బిఎంఎస్ యూనియన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాజీ విశ్రాంతి కార్మికులు డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ఒకసారి, మెడికల్ కార్డు రెన్యూవల్ మరొకసారి రెండు వేరు వేరు గా రెన్యువల్ చేయడం కష్టమవుతుందని కావున మెడికల్ కార్డు రెన్యువల్ను కూడా చేయాలని వారు సింగరేణి యాజ మాన్యానికి, సింగరేణి సంబంధిత అధికారులకు మరోసారి విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సమావేశం






**మంచిర్యాల ,26,అక్టోబర్ (క్రైమ్ మిర్రర్):** సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సమావేశాన్ని ఆదివారం హైదరాబాద్లో నిర్వహించారు. సీఎంపిఫ్ ప్రాంతీయ కొత్తగూడెం కమిషనర్ వంశీధర్ , అసిస్టెంట్ కమిషనర్ పి.చిరంజీవి ఈ సమావేశానికి హాజరై ప్రసంగించారు.వారిద్దరూ ఇద్దరూ చాలా అంశాలపై హైలైట్ చేసి తెలిపారు . భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ గురించి అవగాహన కల్పించడానికి, ప్రచారం చేయడానికి సీఎంపిఎఫ్ సంస్థ స్పెషల్ ప్రోగ్రాం ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ అధికారులతో ప్రాంతీయ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ సింగరేణి మేనేజ్మెంట్తో ఒప్పందం కుదుర్చుకుని కోల్ బెల్ట్ ప్రాంతాలలో, హైదరాబాద్లో కూడా శిబిరాలను కలిగి ఉండటానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించారన్నారు . "డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్" లను క్రియేట్ చేసే విధానాన్ని సభ్యులకు వివరంగా వివరించారు. స్వీయ పెన్షన్ లేదా వితంతు పెన్షన్ను కొనసాగించడానికి వారు జీవన్ ప్రమాణ్ యాప్ లేదా ఉమాంగ్ యాప్ను ఉపయోగించి లైఫ్ సర్టిఫికేట్ను రూపొందించవచ్చని కూడా అన్నారు . డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, సవరించిన రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు మరియు వితంతు పెన్షన్ క్లెయిమ్‌ల పరిష్కారంపై సమావేశం లో సభ్యులు లేవనెత్తిన సందేహాలకు రీజినల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ లు సమాధానం ఇచారు . పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ఫిర్యాదులను ఎప్పుడైనా పరిష్కరిస్తామని ,ఫోన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా వారిని సంప్రదించాలని సూచించారు. అధ్యక్షుడు పి వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన ఈ వార్షిక జనరల్ బాడీ సమావేశం లో ప్రధాన కార్యదర్శి జెవి దత్తాత్రేయులు , ఇతర ఆఫీస్ బేరర్లు , దాదాపు 200 మంది మాజీ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భాగా సమావేశానికి హాజరైన సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు. పలు విషయాలు ,సూచనలు చేసిన సీఎంపిఎఫ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# రవీంద్రనగర్ నుండి బూరెపల్లి,వరకు బస్సు సౌకర్యం కల్పించండి.

**రౌతు రామన్న, గ్రామస్తులు..**

**మంచిర్యాల ,26,(క్రైమ్ మిర్రర్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని బాబాపూర్ రౌతు రామన్న, లంబాడి హెటీ గ్రామస్తులు మాట్లాడుతూ రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు గత సంవత్సరాలనుండి బస్సు సౌకర్యం అధికారులు కల్పించారు.గత నెలనుండి బస్సును బందు చేయడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నామని, బాబాపూర్, నందికొడ్, లంబాడి హెటీ, గువ్వగూడెం, జాజుల గూడెం, కార్ రెబ్బేన, రెన్వెళ్ళి, బూరెపల్లి ప్రజలు తెలిపారు. బస్సు సౌకర్యం ఉన్న కానీ ఇట్టి బస్సు ను గంగాపూర్, కోర్సిని మార్చినారు. అందువల్ల నిత్యావసర వస్తువులు, విద్యార్థులు పాఠశాలలకు, కాలేజికి వెళ్లాలన్న, ప్రయాణించాలన్న ఇబ్బందులు తప్పడం లేదని. ఆటో లు అధిక చార్జీల భారం అవుతుందని, మాకు గత సంవత్సరము బస్సు సౌకర్యం లేనందున సమస్యను, అధికారులకు విన్నవించగాసానుకూలంగా స్పందించి మాకు డిపో మేనేజర్ మాకు గత సంవత్సరము కల్పించారాని, ఇప్పుడు అదే బస్సు ను రూట్ మార్చినందున పలు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు పడుతున్నమని రవీంద్రనగర్ నుండి బూరెపల్లి కి బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకొంటున్నాము సంబంధిత అధికారులు స్పందించి మాకు బస్సు సౌకర్యం కల్పించి ఆదు కోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.ఇట్టి విషయం పై చింతల మానేపల్లి మండలం, ప్రజాజ్యోతి రిపోర్టర్, కుమ్మరి లింగయ్య, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాబస్ డిపో మేనేజర్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా గతంలో రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు సౌకర్యం కల్పించామని,ఇప్పుడు కోర్సీ ని నుండి గంగాపూర్ మార్చమని అన్నారు. సందర్భాన్ని బట్టి పరిశీలన చెసి 10గ్రామాల ప్రజల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా ప్రయత్నం చేస్తామన్నారు.ఏది ఏమైనా ప్రజల కు రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు బస్సు సౌకర్యం కల్పించి, ఇబ్బందులు తొలగించి ఆదుకోవాలని, పలు గ్రామాల ప్రజలు వేడుకొంటున్నారు..

# బీజేపీ పార్టీలో చేరికలు

**మంచిర్యాల ,26,(క్రైమ్ మిర్రర్):** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సమక్షంలో ఆదివారం మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం కాసిపేట మండలం నుంచి పలువురు యువకులు బీజేపీ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వారు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై దేశ ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పార్టీలో అనేక మంది చేరుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన గెలిచేది బీజేపీ పార్టీ మాత్రమే అని అన్నారు.

